www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అసు నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 1, ఆగస్టు 2025 పేజీలు: 04

వన యజ్ఞం కాస్తా భగ్నం...

ప్రజా వైద్యశాల పార్కులో మొక్కల నరికివేత

పార్కును ధ్వంసం చేసిన వారిపై వైద్యుల అసహనం

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)
-జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:

వనపర్తి జిల్లా కేంద్రంలో రెండు దశాబ్దాల క్రితం ఓ ప్రధాన దినపత్రిక నేతృత్వంలో చేపట్టిన వన యజ్ఞం భగ్నం చేశారు. ఎస్ ఆర్ శంకరన్ లేదా సైదం వెంకట లక్ష్మమ్మ మెమోరియల్ పార్కుగా గుర్తింపు పొందిన మున్సిపల్ పార్కులో చెట్ల నరికివేత దురాగతానికి పాల్పడ్డారు. మొక్కలు పెంచాలి.. పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రభుత్వాలు ఓవైపు నినదిస్తుంటే అధికారుల పట్టింపు లేని తనం, రాజకీయ నాయకుల జబర్దస్థితో ఏపుగా పెరిగిన చెట్లను ఎడాపెడా నరికి వేశారు. పట్టణ నడిబొడ్డున కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకూడదనే ఉద్దేశంతో ప్రజా వైద్యశాలకు చెందిన ప్రజా వైద్యులు డాక్టర్ మురళీధర్ శారద దంపతులు నడుం బిగించారు. లక్షలు వెచ్చించి ఆసుపత్రి సిబ్బందితో కలిసి పార్కుకు చుట్టూ ప్రహరీ నిర్మించి ప్రకృతి ప్రేమికులకు ఆహ్లాదాన్ని అందించే చెట్లను సుదూర ప్రాంతం నుంచి తెప్పించి నాటారు. చిన్నపిల్లలు ఆడుకునేందుకు ఊయల, జారుడు బండ వంటివి ఏర్పాటు చేసి సీనియర్ సిటిజన్స్ కోసం ఖరీదైన కుర్చీలను కూడా నెలకొల్పారు. మొక్కల సంరక్షణ, పార్కు పరిరక్షణ కోసం ఒక వ్యక్తిని నియమించి నాటిన మొక్కలకు నీళ్లు పట్టడంతో పాటు పార్కు పరిరక్షణకు కృషి చేశారు. ప్రజా వైద్యుల సంరక్షణలో ఉన్న సమయంలోనే మిగతా 2లో..

అటెండరే దిక్కు!

ఒక డాక్టరు మూడు నెలలు లివ్‌లో.. ఇంకొకరు డిప్టేషన్‌లో..

ఎప్పుడు చూసినా అటెండర్‌తో దర్శనం ఇస్తున్న పశు వైద్యశాల?

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి,
(నేటి ఫోకస్‌న్యూస్) జులై 31:

లింగాల మండల కేంద్రంలో ఉన్న పశువైద్యశాల ఎప్పుడు చూసినా అటెండర్‌తో దర్శనం ఇవ్వడం పట్ల మండల ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశు వైద్యశాలలో రెగ్యులర్ డాక్టర్ ప్రియాంక మూడు నెలల పాటు సెలవులు పెట్టుకోవడం పట్ల, బల్మూరు డాక్టర్‌గా ఉన్న అనిల్ మిగతా 2లో..

పండంటి బిడ్డకు జన్మనిచ్చి.. తల్లి మృత్యువాత...

- ప్రైవేటు వైద్య నిర్వాహకం వల్ల నిండు ప్రాణం బలి
- ప్రాణం కాపాడుకునేందుకు తల్లిదండ్రులు ఆపసోపాలు
- అచ్చంపేట ఎంఎంఆర్ ఆస్పత్రి ఎదుట బాధితుల నిరసన

ఉమ్మడి మహబూగర్ జిల్లా ప్రతినిధి,
(నేటి ఫోకస్ న్యూస్) జులై 31:

ఓ నిండు గర్భిణి పురిటి నొప్పులతో బాధపడుతూ.. పండంటి బిడ్డకు జన్మనిచ్చి.. అనంతరం ఆ తల్లి అనంత లోకాలకు వెళ్లిపోయిన సంఘటన అచ్చంపేట నియోజకవర్గం లోని చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరాల ప్రకారం.. అచ్చంపేట మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన శ్రావణి నిండు గర్భిణీతో ప్రసావం కోసం అచ్చంపేట ఎంఎంఆర్ ప్రైవేట్ ఆస్పత్రికి బుధవారం సాయంత్రం వైద్యం కోసం ఆశ్రయించడం మిగతా 2లో..

వనయజ్ఞం.. భగ్నం

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజల మనిషిగా పేరున్న రిటైర్డ్ ఐఏఎస్ ఎస్ఆర్ శంకరన్ విగ్రహాన్ని నెలకొల్పడంతో అప్పటినుండి పార్కుకు మరింత వన్నె వచ్చింది. ఆ తర్వాత పార్కును మునిసిపాలిటీ స్వాధీనం చేసుకుని పార్కులో నాటిన విలువైన మొక్కల ఆలనా పాలనా మరిచారు. దీంతో విలువైన మొక్కలు కొన్ని ఎండిపోగా మరికొన్ని నీటిని అప్పట్లోనే తొలగించి ఇతర అవసరాలకు ఉపయోగించు కున్నారు.

అసలేం జరిగింది ప్రజా వైద్యశాలకు చెందిన డాక్టర్ శారద తల్లి స్మారకార్థం

సైదం వెంకట లక్ష్మమ్మ మెమోరియల్ పేరిట ప్రభుత్వ స్థలాన్ని దత్తత తీసుకొని రంగురంగుల ఆకులు, పూలు పూసే భారీ వృక్షాలను నాటారు. పార్కుకు సమీపంలో ఉన్న ఓ నివాస గృహానికి చెట్ల వేర్లు హాని కలిగించడంతోపాటు ఇంట్లో నివసించే వారికి సూర్యరశ్మి తగలడం లేదనే నెపంతో పార్కులో ఉన్న చెట్లను ఉన్నఫలంగా నరికి వేయడంతో ప్రజా వైద్యులు తీవ్రంగా కలత చెందారు. చెట్ల నరికివేతకు రాజకీయ నాయకుల ప్రోద్బలమా, అధికారుల అత్యుత్సాహమో తెలియదు గాని ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే పార్కులో నిర్దాక్షిణ్యంగా చెట్లను నరికి వేయడంతో ప్రకృతి ప్రేమికులు, పర్యావరణ పరిరక్షకులు చెట్ల నరికివేత అంశంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి పరిరక్షణకు సామాజిక బాధ్యతగా లక్షలు ఖర్చు చేసి వైద్య దంపతులు నిర్మించిన ప్రకృతి వనం గొడ్డలి వేటుకు బలి కావడం ప్రకృతి ప్రేమికులను కలవరపరుస్తోంది. మునిసిపల్ పార్కులో ఏర్పాటుచేసిన చెట్లను నరికిన దుస్సాహసులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.



అటెండరే దిక్కు!

(మొదటిపేజీ తరువాయి..)

ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టారు. అనిల్ నెలకు రెండు మూడుసార్లు చుట్టపు చూపుగా వస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. లింగాల మండల పరిధిలో పశువుల సంపద ఎక్కువ ఉండడం పట్ల అవి రోగాల బారిన పడితే గత్యంతరం లేక పశు వైద్యశాలకు తీసుకొస్తే అక్కడ అటెండర్ వైద్యం అందిస్తున్నారని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని పశు వైద్యశాల డాక్టర్ గది ఎప్పుడు చూసినా కాలికూర్చితో దర్శనం ఇస్తుంది.

పైన పటారం.. లోన లొటారం..

పశు వైద్యశాల భవనం బయట చూస్తే చాలా బాగుంది అన్న విధంగా ఉంటుంది. లోనికి వెళ్లి చూస్తే భవనం పైకప్పు పెచ్చులూడి ఎక్కడ పడితే అక్కడ గోడలు నేర్ర వారి దర్శనమిస్తుంది. ఈ భవనం పైన పటారం లోన లొటారం అన్న విధంగా ఉందనీ స్థానికులు, పాడి రైతులు అంటున్నారు. విలువైన

మందులు తడిసి బూజు పట్టడం జరుగుతుందని వాటి రైతులు వాపోతున్నారు. భవనంలో ఉండడానికి కూడా డాక్టర్లు, సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు.

డాక్టర్ అనిల్ వివరణ..: నాది రెగ్యులర్ పోస్టు బల్మూరు మండలం, ఇన్చార్జి పోస్టు లింగాలలో ఇవ్వడం జరిగిందని, రెగ్యులర్‌గా రావడానికి బాధ్యతలు పెరగడం పట్ల సకాలంలో రాలేకపోతున్నానని ఫోకస్ న్యూస్‌తో ఫోన్లో తెలిపాడు.

పండంటి బిడ్డకు జన్మనిచ్చి.. తల్లి మృత్యువాత

(మొదటిపేజీ తరువాయి..)

జరిగిందని బంధువులు తెలిపారు. అంతకుముందు ప్రభుత్వ జాబ్ కానలో ప్రసవం కోసం వెళితే ఇంకా పది రోజులు సమయం పడుతుందన్నారు. గర్భిణీ నొప్పులు భరించలేక పోవడంతో రక్తస్రావం అధికం కావడం పట్ల చివరకు ఆపరేషన్ చేసి బిడ్డను కాపాడారు. రక్తప్రసన్న మరింత అధికం కావడం పట్ల నాగర్‌కర్నూల్ వెళ్ళమని చెప్పడంతో అక్కడికి వెళ్లిన ఫలితం లేక కల్వకుర్తి నుండి హైదరాబాద్ తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో ఆతల్లి అనంత లోకాలకు వెళ్లి పోయిందని తల్లిదండ్రులు విలపిస్తూ వాపోయారు.

మృతదేహాన్ని ఎంఎంఆర్ హాస్పిటల్ ముందు పెట్టి నిరసన వ్యక్తం..

మహిళా మృతదేహాన్ని అచ్చంపేట ఎంఎంఆర్ ప్రైవేటు హాస్పిటల్ ముందు పెట్టి

పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. పరిస్థితి విషమించడం పట్ల ఆసుపత్రి నిర్వాహకులు అక్కడి నుండి వెనుతిరిగి వెళ్ళిపోయారు. సంఘటన స్థలానికి అచ్చంపేట ఎస్సై భాస్కర్‌తో పాటు బల్మూరు, లింగాల మండలాల ఎస్సైలు పోలీస్ సిబ్బంది ఆసుపత్రికి చేరుకున్నారు. ఇలాంటి గొడవలు లేకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి..

తొర్రూరు, (ఫోకస్‌న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు)-ఆగస్టు 01:

ఆగస్టు 10న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచరికాన్ని ఎదిరించి స్వేచ్ఛ కోసం గోల్కొండ ను ఆక్రమించి ఉద్యమించిన మహానీయుడు ప్రజలకు స్వేచ్ఛ కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి పాపన్న గౌడ్ అని అన్నారు. జై గౌడ ఉద్యమ జాతి అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి గౌడ మిత్రులు, గౌడ సంఘ నాయకులు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిమ్మల వెంకన్న గౌడ్, చీకర్ శ్రీనివాస్ గౌడ్, జీఎస్పీఎస్ అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్ గౌడ్ శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల యాదగిరి గౌడ్, ఉప్పలయ్య గౌడ్, రావుల సదానందం గౌడ్ పాల్గొన్నారు.

ఒక్క సీసీ కెమెరా వంద నిఘా నేత్రాలతో సమానం

- **హైమాస్ట్ లైట్లు, సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎస్పీ**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఒక్క సీసీ కెమెరా వంద నిఘా నేత్రాలతో సమానమని ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం వనపర్తి పట్టణ శివారు పెబ్బేర్ రోడ్డు మెడికల్ కాలేజ్, వే సైడ్ మార్కెట్, కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు, సీసీ కెమెరాలను శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా ఎస్పీ రావులగిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ శివారులోని ఈ కూడలిలో హైమాస్ట లైట్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా మెడికల్ కళాశాల విద్యార్థులతో పాటు పట్టణ వాసులకు సైతం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా గ్రంధాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, వెంకటేశ్వర్లు, సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి మండల అధ్యక్షులు రవికిరణ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శంకర్ గౌడ్ సేవలు ప్రశంసనీయం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ప్రధానోపాధ్యాయుడిగా పలుస శంకర్ గౌడ్ సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెళ్ళ చిన్నా రెడ్డి అన్నారు. 36 సంవత్సరాలు విద్యాశాఖలో ఉంటూ గురువారం ఉద్యోగ విరమణ చేసిన యాపర్ల జడ్పీ హై స్కూల్ హెడ్ మాస్టర్ శంకర్ గౌడ్ ను వనపర్తిలో ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా ఆంగ్లం,గణిత శాస్త్రాలను బోధిస్తూ ప్రధానోపాధ్యాయుడిగా తన తోటి టీచర్లకు చక్కటి మార్గదర్శనం చేసిన ఘనత ఆయనదని అన్నారు.దాతల సహకారంతో పాటు తన సొంత డబ్బులతో విద్యార్థుల పాఠశాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేసిన ఉత్తమ ఉపాధ్యాయుడు శంకర్ గౌడ్ అని డా.చిన్నారెడ్డి కొనియాడారు.

గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు యాపర్ల ఉన్నత పాఠశాల నూతన భవనం కోసం నిధుల మంజూరికి కృషి చేశానని ఆప్పుడు అనివార్య కారణాల వల్ల సాధ్యపడలేదని ,ఉపాధ్యాయుల కోరిక మేరకు ఇప్పుడు తప్పక మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీర్ల జనార్దన్ ఉపాధ్యాయులు శ్రీవర్ధన్ రెడ్డి, స్వామి, మైనొద్దీన్, రాములు, బైరోజు చంద్ర శేఖర్, వెంకటస్వామి,ఈశ్వర్ రెడ్డి,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాంతకమైన వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు
ఆగస్టు 01

పెద్దవంగర మండల కేంద్రంలోని చిన్న వంగర గ్రామంలో జన వికాసం ఆధ్వర్యంలో మెడికేర్ హాస్పిటల్ తొర్రూరు వారి సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాకనాటి రామకృష్ణారెడ్డి.. మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధులు బాగా వస్తున్నాయని వాటితో పాటు షుగర్ బిపి లాంటి వ్యాధులతో చాలామంది బాధపడుతున్నారని అలాంటి వారందరికీ ఈ ఉచిత ఆరోగ్య శిబిరం వల్ల చాలా మేలు జరుగుతుందని అన్నారు. కాబట్టి అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మెయిన్ కోఆర్డినేటర్ ఎం రమ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని గుంతలు వంటి వాటిలో నీరు నిలవకుండా చూసుకోవాలని అన్నారు. మొత్తం 150 మంది గ్రామస్తులు ఈ సేవలను వినియోగించుకున్నారు కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఏం సరిత. వైద్య బృందం డాక్టర్ నరేష్. రాధాకృష్ణ. కిరణ్ కుమార్. శ్రీకాంత్. మాజీ సర్పంచ్ జలగం లక్ష్మి. కారోబార్ మధుకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీస్ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకు డ్యూటీ మీట్‌లు దోహడపడుతాయి

తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష బిస్ట్

వరంగల్ జిల్లా:నేటి ఫోకస్ న్యూస్:

పోలీస్ అధికారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకుగా పోలీస్ డ్యూటీ మీట్‌లు ఎంతగానో దొహడపడుతాయని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష్ బిస్ట్ తెలిపారు.. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో పి.టి.సి మామూనూర్ వేదికగా ఎర్పాటు చేసిన రెండవ తెలంగాణా పోలీస్ డ్యూటీ మీట్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. నేటి నుండి మూడు రోజుల పాటు జరగనున్న తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో రాష్ట్రంలో ఏడు జోన్లతో పాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్లు, సిఐడి ఇంటలిజెన్స్ ,యాంటీ నార్కోటిక్ బ్యూరో,సైబర్ సెక్యూరిటీ వింగ్, జి.ఆర్.పి, ఐటీఅండ్‌టి, అక్టోపస్, గ్రేహౌండ్స్ విభాగాలకు చెందిన సూమారు నాలుగు వందలకుపైగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైటిఫిక్ ఎయిడ్, యాంటీ సబటేజ్ చెక్,కంప్యూటర్,డాగ్ స్క్వాడ్, ప్రొపెషనల్ ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీలకు సంబంధించిన 25 విభాగాల్లో పోటీ పడనున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా ఈ పోటీల్లో పాల్గొన్న పోలీస్ అధికారులు నిర్వహించిన అనంతరం క్రీడాలో ముఖ్య అతిథి చేతుల మీదుగా డ్యూటీ మీట్ జెండాను ఎగురు వేసారు. ఈ సందర్భంగా అభిలాష్ బిస్ట్ మాట్లాడుతూ నూతన ఉత్తేజంతో పోటీల్లో పాల్గొన్న అధికారులను అభినందిస్తూ... దేశంలో నేర దర్యాప్తుతో పాటు అన్ని విభాగాల్లో తెలంగాణ మొదటి రెండు స్థానాల్లో నిలువడం సంతోషించదగ్గ విషయమని మీరందరు కష్టపడి పని చేయడం ద్వారా మనకు ఈ కీర్తి ప్రతిష్ఠలు వచ్చాయని, అలాగే జాతీయ స్థాయిలో డ్యూటీ మీట్‌లో చక్కటి ప్రతిభ కనబరిచి అన్ని విభాగాల్లో పతకాలను సాధిస్తారని ఆశిస్తూన్నానని అన్నారు.....

అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాతూ వరంగల్‌లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం ఇది రెండవసారని, గతంలో 2008 ఇక్కడ డ్యూటీ నిర్వహించడం జరిగిందని, ఇటీవల జరిగిన 68వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీసులు 18 పతకాలు సాధించిన తోలి రాష్ట్ర పోలీస్‌గా తెలంగాణ ఘనత సాధించిందని అయన పేర్కొన్నారు... ఇదే రీతిలో త్వరలో జరిగే జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించేందుకు ప్రతి పోలీస్ కృషి చేయాలని తెలిపారు... అంతకు ముందు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై వివరించారు. కార్యక్రమములో సిఐడి డీఐజీ నారాయణ నాయక్, ఏస్పీ రాంరెడ్డి, డిసిపిలు అంకిత్‌కుమార్, షేఖ్ సలీమా, రాజమహేంద్ర నాయక్, పిటిసి ప్రిన్స్‌పాల్ పూజ, కమాండెట్లు రాంకుమార్, రామకృష్ణతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు...

శుభకార్యాల్లో మాజీ ఎమ్మెల్యే రావుల

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తిలో గురువారం జరిగిన పలు శుభకార్యాలకు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర రెడ్డి హాజరయ్యారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి మారం బాలకృష్ణ కూతురి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆ తర్వాత పట్టణానికి చెందిన ప్రముఖ నాయకుడు, రావులకు చాలా సుపరిచితులైన గంధం బాలమీరు మనవరాలి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించగా గురువారం వారి నివాసానికి వెళ్లి చిన్నారిని ఆశీర్వదించి తల్లిదండ్రులు కొప్పుల భావన వాసుదేవ్ లకు శుభాభినందనలు తెలిపారు. అలాగే పెబ్బేరు కు చెందిన గౌని బుచ్చారెడ్డి కుమారుడి వివాహ వేడుకకు వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆ తర్వాత బుధవారం జరిగిన కొన్ని వేడుకలను పురస్కరించుకొని వారి ఇండ్లకు వెళ్లి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, పెబ్బేరు రాజశేఖర్, ఎద్దుల సాయికుమార్, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, జాతృ నాయక్, నందిమల్ల రమేష్, గౌస్, యుగంధర్ రెడ్డి, వాహీద్, బాలు నాయుడు, కొత్తకోట బాలయ్య, వహీద్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తా

-పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 01

పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న ఎరుకల కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గురువారం ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు,పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ నడిగడ్డ శ్రీనివాస్ లతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలు సమాన హక్కులు పొందాలని, ఎరుకల వర్గం అభివృద్ధికి, హక్కుల సాధనకు అలౌకికంగా పనిచేస్తున్న ఈ పోరాట సమితి గత 29 ఏళ్లుగా తీసుకుంటున్న కృషి ప్రశాంతనీయమైందన్నారు. ఎరుకల సామాజిక,ఆర్థిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎలకల సంఘం నాయకులు దేవసాని సురేష్, దేవరాయ వెంకన్న, అంగడి అంజమ్మ ఎల్లయ్య, అంగడి సోమ నరసయ్య, నడిగడ్డ సంపత్, ఉప్పలయ్య, నడిగడ్డ మధు, యాకయ్య, కృష్ణయ్య, యాదగిరి, సోమయ్య, వీరేందర్, నగేష్, సతీష్, ఉపేందర్, కృష్ణ, రామచంద్రు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన రేషన్ కార్డుల జాతర

-ఒకే రోజు 22968 రేషన్ కార్డుల పంపిణీ.

-పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని BRS

-కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యం.

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా గణపురం, పెద్దమందడి వనపర్తి మున్సిపాలిటీ, వనపర్తి మండలాలకు సంబంధించి బుధవారం 22 968 రేషన్ కార్డులు లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి అందజేశారు. జిల్లా గణపురం మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 3489 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. పెద్దమందడి మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే 4843 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అదేవిధంగా వనపర్తి మండలం వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి పట్టణంలోని %వీదీ% ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 14635 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ

గత 10 సంవత్సరాల %దీ=నా% పాలనలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విమర్శించారు.నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు.గ్రామ గ్రామాన వందల వేల సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు అవ్వడంతో నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం నేడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, రేషన్ కార్డుల పంపిణీతో నిరుపేదలు గ్రామాలలో ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు.వనపర్తి నియోజకవర్గంలో నాయకులు తనతో అభివృద్ధితో పోటీపడాలని అనవసరమైన విమర్శలు చేయకూడదని ఎమ్మెల్యే సూచించారు.ఇప్పటికే 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులు వనపర్తిలో కొనసాగుతున్నాయన్నారు.దాదాపు మరో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను త్వరలోనే చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

వనపర్తి నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలలో లేని నిక్కష్ట పాలన గత పదివేలలో కొనసాగిందని, పదేళ్లలో కబ్జాలపై దృష్టి పెట్టారే తప్ప అభివృద్ధిపై పెట్టలేదని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో తీసుకువచ్చిన సాగునీటి కాలువలకు బొక్కలు పెట్టి తామే నీరు తెచ్చామని పేర్లు మార్చుకొని తిరిగినంత మాత్రాన అది సార్థకం అయిపోదని ఎమ్మెల్యే అన్నారు.

కాంగ్రెస్ సర్కార్ పాలనపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై అనునిత్యం విమర్శలు చేసే కేటీఆర్ కు ఎమ్మెల్యే నేరుగా సవాల్ విసిరారు.వనపర్తి నియోజకవర్గానికి నేను ఎమ్మెల్యే ఎలాగో కేటీఆర్ కూడా ఎమ్మెల్యే లేనని ఎమ్మెల్యే స్థాయి నాయకుడికి ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా తాము సిద్ధంగా ఉన్నామని ఎక్కడికైనా వస్తామని ఎమ్మెల్యే కేటీఆర్ కు నేరుగా సవాల్ విసిరారు.నేటి ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఈ క్రమంలోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టిసి బస్సులు కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా నియమించి ప్రధానోపాధ్యాయులకు సైతం హాజరు తీసుకునే పవర్ మహిళలకు ఇచ్చింది నేటి రేవంత్ సర్కార్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఆయా మండలాల తాసిల్దారులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు భక్తి భావన పెంపొందించుకోవాలి

-టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 01

ప్రతి ఒక్కరూ భక్తి భావనను పెంపొందించుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.పట్టణ కేంద్రంలో కంటాయపాలెం రోడ్డులోని పాటిమీద ఆలయ పున:నిర్మాణ దాతలు పత్తి చిలకమ్మ సమ్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాలయ ఆలయం పునఃప్రతిష్టాపన మహోత్సవాన్ని ప్రారంభించారు. భక్తిశ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరులో ఇలాంటి పవిత్రమైన శివాలయం పునఃప్రతిష్టాపన కార్యక్రమం జరగడం ఆనందదాయకమని, భక్తుల కోరికలు నెరవేరే పవిత్ర క్షేత్రంగా ఈ ఆలయం రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు.భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, ఐశ్వర్యం, అభివృద్ధి కలగాలని ప్రార్థించారు. అధ్యాత్మికతతో కూడిన ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలలో ధైర్యం, విశ్వాసం పెరుగుతుందన్నారు. దేవాలయం పునఃప్రతిష్టాపనకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు, స్థానిక అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 01

జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పేర్కొన్నారు. ఆగస్టు 8న మహబూబాబాద్ లో జరిగే ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా మహాసభల కరపత్రాలను గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి లకావత్ యాదగిరి నాయక్ తో కలిసి ఝాన్సీ రెడ్డి కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జర్నలిజం అనేది ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని అన్నారు. అందరం కలిసి పనిచేసినప్పుడే ప్రజలకు మేలు చేయగలుగుతామని చెప్పారు. వార్తల సేకరణలో,వాటిని ప్రచురించడంలో జర్నలిస్టుల కృషి మరువలేనిది అన్నారు.గత ప్రభుత్వాలకంటే నేడు తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు

జర్నలిస్టులకు పింఛన్లు,వారి పిల్లలకు పాఠశాల ఫీజులల్లో రాయితీ, వివిధ కారణాలతో మృతి చెందిన ప్రతి జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు.దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనివిధంగా తెలంగాణలో 18 వేల మంది అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్నారని,త్వరలోనే కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

త్వరలోనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రతి జర్నలిస్టుకూ ఇండ్ల స్థలాలు కేటాయించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మహాసభలకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. తొర్రూరు మాజీ సర్పంచ్,గిరిజన జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ధరావత్ రాజేష్ నాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, జర్నలిస్టు జిలకర రాజు, గిరిజన నాయకులు బానోత్ అభిరామ్,అజ్మీర రమేష్,బానోత్ సాగర్, భానోత్ వీరన్న నాయక్, గోపి నాయక్, హపావత్ సురేందర్, జాటోత్ సంతోష్, జాటోత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'ఇందిరా మహిళా శక్తి' క్యాంటీన్ మహిళలకు ఆర్థిక భరోసా..

ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 01

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ మహిళలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వనిత మహిళా శక్తి క్యాంటీన్ ను పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్వినీ రెడ్డి. జిల్లా కలెక్టర్ డాక్టర్ షేక్ రిజ్వానా బాషా. కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి నేతృత్వంలో 'ఇందిరా మహిళా శక్తి' పథకం మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగించేందుకు గొప్ప అవకాశం. ఈ క్యాంటీన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల మహిళలు తక్కువ పెట్టుబడితో స్వయం ఉపాధిని సాధించగలుగుతారు. ఇదే తరహాలో ప్రతి మండల కేంద్రంలో ఈ క్యాంటీన్లు ఏర్పడాలని నా ఆకాంక్ష" అని చెప్పారు. మహిళల జీవితాల్లో మార్పు తీసుకురావాలంటే వాళ్లకు ఆర్థిక స్వతంత్రత అవసరం. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి కార్యక్రమాలు మహిళలలో ఆత్మవిశ్వాసం పెంచుతాయి. జిల్లా పరంగా ఇలాంటి మహిళా ఉపాధి కేంద్రాలను మరిన్ని స్థాపించే దిశగా కృషి చేస్తాం అని తెలిపారు..

కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. .